జగనన్న కాలనీల్లో గృహ ప్రవేశాల జోరు

పాలకోడేరు: జగనన్న కాలనీల్లో ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీలోని పేదల ఇళ్ల నిర్మాణాల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇల్లు నిర్మాణాలు పూర్తి కావస్తుండడంతో పలు గ్రామాల్లో ఉత్సాహంగా గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నెలలో మంచి ముహూర్తాలు ఉండడంతో పలువురు గృహప్రవేశాలకు మూహూర్తం ఖరారు చేసుకున్నారు. మండలంలోని మోగల్లు, పాలకోడేరు, కోరుకొల్లు, విస్సాకోడేరు, కుముదవల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక లేవట్లలో జగనన్న కాలనీలు నూతన గృహాలతో కళకళలాడుతున్నాయి. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టిలబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకునే విధంగా ఏర్పాట్లు చేయడంతో వేగంగా ఇంటి నిర్మాణాలు పూర్తయ్యాయి. మోగల్లు గ్రామంలో గురువారం లబ్ధిదారులు కొల్లి సుజాత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇంటికి గృహ ప్రవేశం చేశారు. ఈ నేపథ్యంలో హౌసింగ్ ఏఈ బీవీ నరసింహారావు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 2396 లబ్ధిదారులు ఉన్నారని 648 మంది తమ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు అన్నారు. మరో 450 మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయన్నారు. 71 మంది లబ్ధిదారులు స్లాబ్ దశకు చేరుకున్నాయన్నారు. ఉగాది నాటికి మరికొంతమంది నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలిపారు.


మోగల్లులో జగనన్న కాలనీలో గృహ ప్రవేశం చేసిన కొల్లి సుజాత కుటుంబం

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీ రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పిప్పర నుంచి తాడేపల్లిగూడెం వరకు సాగిన కిసాన్ మోర్చా ర్యాలీ గురువారం పట్టణంలో ముగిసింది. బహిరంగ సభకు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ల పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని తెలిపారు. దేశంలో కార్పొరేట్ల హవా సాగుతుందని, అన్ని వర్గాలు నష్టపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతకాయల బాబూరావు. ఫార్వర్డ్ బ్లాక్ రైతు సంఘం నాయకులు దండు శ్రీనివాస్ రాజు, భారత రాష్ట్ర సమితి నాయకులు జి.శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు సిరపరపు రంగారావు, కరెడ్ల రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, మండల నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు


కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదగా అవార్డు అందుకుంటున్న కంతేటి వెంకట్రాజు


జిల్లా కలెక్టర్, జేసీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డీటీ రాజ్ కిషోర్

భీమవరం(ప్రకాశం చౌక్): కలెక్టరేట్ ప్రాంగణలో కలెక్టర్ పి ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన 74వ భారత గణతంత్ర వేడుకల్లో జిల్లాలోని స్వచ్ఛంద సేవ కార్యకర్త , ప్రముఖ సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, ఆధ్యాత్మిక సేవకులు కంతెటి వెంకటరాజులను ,జిల్లా ఉత్తమ సంఘ సేవకులుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. అవార్డు అందుకున్న రంగసాయి, వెంకట్రాజులను పట్టణ ప్రముఖులు పలువురు అభినందించారు.

సమాచార శాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సమాచార శాఖ సిబ్బంది కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సమాచార శాఖ సిబ్బంది దేవరకొండ సోమరాజు, రెడ్డి వైశాలిలకు వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ విధుల్లో ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అవార్డు అందుకున్న వారిని కార్యాలయ సిబ్బంది అభినందించారు. అలాగే భీమవరం 8 వార్డు సచివాలయం అడ్మిన్ జీవీఎస్ఎస్ మూర్తి కలెక్టర్ పి.ప్రశాంతి. జాయింట్ కలెక్టర్ జేవి మురళీ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందకున్నారు.

రాజ్ కిషోర్‌కు అవార్డు

ఆకివీడు: డిప్యూటీ తహసీల్దార్‌గా ఉత్తమ సేవలందించినందుకు రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక డీటీ రాజ్ కిషోర్‌కు జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జేసీ మురళీ కృష్ణల చేతుల మీదుగా ఉత్తమ అవార్డును స్వీకరించారు. మండలంలో రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న డీటీకి అవార్డు లభించడంపై పలువురు మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ పథకాలు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పోడూరు గ్రామంలో గురువారం ఆయన అధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగ గడిచిన 3 ఏళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో ఆయన ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముందు 7 పాలేల శెట్టి బలిజ సంఘం కమ్యూనిటీ హాలు భవనానికి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరరావు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ చేకూరి సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, ఎంపీటీసీ సభ్యులు పోడూరి నాగరాజారావు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలా ఏడుకొండలు, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరి బాబు పాల్గొన్నారు.


పోడూరులో పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

ఘనంగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగ గ్రామంలో రూ. 35 లక్షలతో నూతనంగా నిర్మించిన శ్రీకనక దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు హోమ, వాస్తు పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మించిన భారీ విగ్రహాన్ని, పాత విగ్రహాన్ని పునఃప్రతిష్టా కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన కొవ్వూరి సోమభాస్కరరెడ్డి, రామతులసి దంపతులు నిర్వహించగా, సింహ విగ్రహ ప్రతిష్ఠను సత్తి వీర్రెడ్డి ఆదిలక్ష్మిదంపతులు, శిఖర ప్రతిష్ఠను జుత్తిగ సత్యనారాయణ, దుర్గ దంపతులు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

ఆసుపత్రికి వీల్‌చైర్ బహూకరణ

యలమంచిలి: ఆసుపత్రికి వచ్చే వికలాంగులకు, పెద్ద వయస్సు రోగులకు మెట్లు ఎక్కడం కష్టం కాకూడదని వీల్ చైర్ ఇచ్చారని మేడపాడు ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి పాలకొల్లు శాఖ సభ్యులు గురువారం మేడపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆమె చేతుల మీదుగా వీల్‌చైర్ బహూకరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి పాలకొల్లు శాఖ చైర్మన్ చవ్వాకుల నరేష్ కోశాధికారి వినుకొండ శేషాద్రి, కార్యదర్శి కుంపట్ల రాము సభ్యులు గుప్తాలకు చిరు సత్కారం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, వైఎస్సార్ సీపీ నాయకులు గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, డేగల వెంకటేశ్వరరావు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కొవ్వూరి ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకోడేరు: మండలంలోని 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకు పెన్నాడ, శృంగవృక్షం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



అయిభీమవరం రోడ్డులో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

ఆకివీడు: పేదలకు చేసే సేవలే సమరయోధుల ఆశయాలను నెరవేర్చడమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్వతంత్ర సమరయోధుడు స్వర్గీయ కట్టా వెంకన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, కౌన్సిలర్ కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్(రవి) ఆధ్వర్యంలో పేదలకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయిభీమవరం రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైమావతి మాట్లాడుతూ సమరయోధుల త్యాగాల వల్లే మనం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, కౌన్సిలర్ గేదల అప్పారావు, నాయకులు గుండా సుందరరామ నాయుడు, వేజెళ్ల దిలీప్, షేక్ వలీ తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడునగర పంచాయతీ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో చైర్మన్ జామి హైమావతి, కమిషనర్ తిరుమలరావు



ఉండి ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



భీమవరం ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు



భీమవరం డీఎన్నార్ కళాశాలలో ఎన్‌సీసీ కాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న కళాశాల అధ్యక్షుడు నర్సింహరాజు

ఉత్సాహంగా గణతంత్ర వేడుకలు

సాక్షి, భీమవరం: భారత గణతంత్ర దినోత్సవాన్ని భీమవరంలో వివిధ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. డీఎన్నార్ కళాశాలలో పాలకవర్గ అధ్యక్షుడు గోకరాజు వెంకట నర్సింహ రాజు జాతీయ జెండా ఆవిష్కరించి ఎన్‌సీసీ కేడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు),ప్రిన్సిపాల్ డాక్టర్ బియస్ శాంత కుమారి,ఎన్‌సీపీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎ.వీరయ్య పాల్గొన్నారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతి రాజు, డాక్టర్ బిహెచ్‌విఎస్ లక్ష్మి పాల్గొన్నారు. అలాగే దుర్గాపురం మునిసిపల్ పాఠశాలలో హెచ్ఎం షేక్ బాబాజీ సాహెబ్, పొట్టిశ్రీరాములు మునిసిపల్ బాలికల పాఠశాలలో వారణాసి రాధాకృష్ణ భారతీయ విద్యాభవన్స్‌లో స్కూల్ సంచాలకుడు బీవీ శేషగిరిరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో 11వ వార్డు రాజ్‌ట్రస్ట్ భవనంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంటా సుందరకుమార్, ఏలేటి న్యూటన్ తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: గణతంత్ర వేడుకలు మండల వ్యాప్తంగా వాడవాడలో గురువారం ఘనంగా జరిగాయి. ఉండి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఏవీ అప్పారావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.చిలుకూరు ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అల్లూరి వెంకట్రాజు, రుద్రరాజు పరమేశ్వరరాజు పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: గణతంత్ర దినోత్సవాన్ని పలు గ్రామాల్లో ఘనంగా గురువారం నిర్వహించారు. స్థానిక ఆదిత్య విద్యార్థులు 300 అడుగుల జాతీయ జెండాతో నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ వద్ద కమిషనర్ తిరుమలరావు పతాకావిష్కరణ చేశారు. చైర్మన్ జామి హైమావతి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కే.సుజాత జెండా ఆవిష్కరించారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన పరుగు



భీమవరం సెబ్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సెబ్ అడిషనల్ ఎస్పీ రవికుమార్

పందెం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మండల పరిషత్ వద్ద ఎంపీడీఓ శ్రీకర్ జెండా ఆవిష్కరించగా, గాంధీజీ చిత్రపటానికి ఎంపీపీ కఠారి జయలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు.

భీమవరం మండలంలో..

భీమవరం అర్బన్: ప్రస్తుతం మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామంటే ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమేనని ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు అన్నారు. భీమవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 74 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర ప్రభు, సీనియర్ అసిస్టెంట్ ఆచారి, టెక్నికల్ అసిస్టెంట్ చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే చినఅమిరంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం జాన్‌బాబు, గొట్టుముక్కల పద్మరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. చినఅమిరంలోని చిల్డ్రన్స్ హోమ్‌లో రాష్ట్ర అగ్ని, వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బంధన పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

కాళ్లలో..

కాళ్ల: మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కాళ్ల ఎంపీడీఓ కార్యాలయంలో వద్ద ఎంపీఓ స్వాతి, ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగొళ్ళ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణారావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పెనుమత్స విశ్వనాథరాజు, ఎంపీటీసీ పాపోలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



కాళ్ల ఎంపీడీఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

సెబ్ కార్యాలయం వద్ద

సాక్షి, భీమవరం: 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భీమవరం జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్(సెబ్) కార్యాలయం వద్ద గురువార ం ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ ఎటీవీ రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈయస్ సి.భార్గవ, ఇన్‌స్పెక్టర్లు వీవీవీఎస్ఎన్ వర్మ, కె.కోటేశ్వర్, ఇన్‌స్పెక్టర్లు బి.రాజేంద్ర ప్రసాద్, ఎం .రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారికి తోపుడు బండి అందజేత

పాలకొల్లు సెంట్రల్: చిరువ్యాపారం చేసుకునే కాయగూరల వ్యాపారికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ చేయూతనందించారు. గురువారం యడ్ల తాతాజీ మాట్లాడుతూ స్థానిక 15వ వార్డుకు చెందిన ఆళ్ల భవానీ అనే మహిళ తన భర్త కాయగూరల వ్యాపారం చేసుకుంటాడని వ్యాపారానికి కావాల్సిన తోపుడు బండిని ఇప్పించాలని కోరిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం భవానీ ఇంటికి తోపుడు బండిని తీసుకువెళ్లి అందజేసినట్లు తెలిపారు. అడ్డాల నారయ్య, బెజ్జవరపు నాగరాజు, జోగాడ ఉమామహేశ్వరరావు, మద్దాల శ్రీను, గంటా నరేష్, పాలపర్తి కృపానాథ్, పెచ్చెట్టి కృష్ణాజీ, పిల్లా అప్పాజి, తలువూరి భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామాలయంలో వసంత పంచమి పూజలు

తాడేపల్లిగూడెం (టీటీసీ): పట్టణంలోని సుబ్బారావుపేట శ్రీనివాస రామాలయంలో వసంత పంచమి పూజలు వైభవంగా నిర్వహించారు. జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, చిన్నారులతో అక్షరాభ్యాసాలు చేయించారు. విద్యార్థులకు పుస్తకాలు, పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శానం రామకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ చీరకు కిలో వెండి వితరణ

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ముత్యాలంబపురం ముత్యాలమ్మ వారికి చీర నిమిత్తం తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు దువ్వ శ్రీను కిలో వెండిని సమకూర్చారు. ఈ వెండిని గురువారం ఆలయ కమిటీ చైర్మన్ మాకా బాలాజీ, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.హరేరామ్‌ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ హరిబాబులకు దువ్వ శ్రీను కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించారు.

యోగా, వ్యాయామాలతో మంచి ఆరోగ్యం

తాడేపల్లిగూడెం (టీటీసీ): యోగా, వ్యాయామాలతో ఆరోగ్యం సాధ్యమని మునిసిపల్ కమిషనర్ బాలస్వామి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పతంజలి యోగాలయం యోగాచార్యులు ఇంజమూరి మాధవరావు, సభ్యులతో పురపాలక సంఘం కార్యాలయం వద్ద యోగా ప్రదర్శన చేయించారు. వివిధ ఆసనాలు, వాటి ఉపయోగాలు, వివిధ వ్యాధులు ఎలా నయం అవుతాయి తదితర అంశాలను పురపాలక సిబ్బంది, ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లుకు తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాధవరావు, పవన్ కుమార్, బడుగు సుధాకర్‌లను ఘనంగా సత్కరించారు. ఎం.సుభద్ర గుప్తా, రామలక్ష్మి, దత్తాత్రేయశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



కొమరాడలో శ్రీ శివ కేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ఉండాలని దాంతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని కొమరాడ గ్రామంలో సీజీఎఫ్ గ్రాంటు ద్వారా రూ. కోటి నిధులతో శ్రీ శివ కేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ముందుగా వేద పండితుల మధ్య శ్రీ శివ కేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, దేవస్థానం చైర్మన్ రాట్నాల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ రాట్నాల రామకృష్ణ స్వామి, రాట్నాల నాగేశ్వరరావు, సొసైటీ బ్యాంకు త్రి సభ్య కమిటీ చైర్మన్ మద్దాల రమణ, మాజీ సర్పంచ్ రాట్నాల సత్యనారాయణ, అసిస్టెంట్ కమీషనర్ యర్రంశెట్టి భద్రాజి, వర్ధినీడి వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి గంధం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యునైటెడ్ పాస్టర్ల అసోసియేషన్ సమావేశం



మైప లో సేవకులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఉప సర్పంచి జి.ఏడుకొండలు

పాలకోడేరు: దేవుడిచ్చిన సంపదను పేద దిక్కులేని వారికి ఖర్చు చేయాలని ఫిలదెల్ఫియా ప్రార్థనా మందిరం పాస్టర్ వి సత్యం సేవకులకు ఉపదేశించారు. మైప లోని మహిమ సీయోను ఆలయంలో పాస్టర్ కృస్టాఫర్ సంధ్యారాణి అధ్యక్షతన గురువారం యునైటెడ్ పాస్టర్ల అసోసియేషన్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వాక్యోపదేశకులుగా వి.సత్యం మాట్లాడుతూ దేవునిపై భయభక్తులు కలిగి ప్రతి ఒక్కరూ క్రీస్తు గురించి సువార్త ప్రకటించాలని కోరారు. యూపీఏ మండల అధ్యక్షుడు గోపే సాల్మన్ రాజు మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి నెల ఒక్కో గ్రామంలో యూపీఏ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామన్నారు. అలాగే సభ్యులకు ఐడెంటీ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ జి.ఏడుకొండలు సేవకులకు బియ్యం వస్త్రాలు పంపిణీ చేశారు. యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ సమావేశం (యూపీఏ) ఆధ్వర్యంలో రైస్ కుక్కర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు టి.అబ్రహం, పాస్టర్లు విజయకుమార్, దానియేలు, ఆశాపురాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సుందర పట్టణంగా పాలకొల్లు



లాకుల వద్ద వాటర్ ఫౌంటేయిన్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు (క్షీరపురి)ను సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ చెప్పారు. పాలకొల్లు పట్టణంలోని లాకుల వద్ద రూ.28 లక్షలతో నిర్మించిన వాటర్ ఫౌంటేయిన్‌ను గురువారం రాత్రి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. సుమారు రూ.50 లక్షలతో మునిసిపల్ కార్యాలయం వద్ద, తహసీల్దార్ కార్యాలయం వద్ద, యడ్లబజార్ వద్ద వాటర్ ఫౌంటేయిన్‌లు ఏర్పాటుకు పనులు ప్రారంభించినట్లు శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటికే పట్టణంలోని జాతీయ జెండా రంగులతో కూడిన విద్యుత్ దీపాలతో సెంట్రల్ లైటింగ్, పలు కూడళ్లలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే బ్రాడీపేట బైపాస్‌రోడ్డు నుంచి యడ్ల బజారు వరకూ విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు డివైడర్లు ఏర్పాటు చేసి పచ్చని మొక్కలు పెంచి ఆధునికీకరణ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం.మైఖేల్‌రాజు, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు ఎంఎస్ వాసు, పార్పి వెంకటరత్నం, పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, డీటీడీసీ బాబు, అడబాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాతూరులో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని పాతూరులో వేంచేసియున్న పురాతన రామాలయం శిథిలం కావడంతో ఆ ఆలయాన్ని తొలగించి నూతన రామాలయం పునఃనిర్మాణానికి గురువారం రైతు సంఘం నాయకులు, దాత కర్రి సీతారామయ్య ఆధ్వర్యంలో కొవ్వూరు గాయత్రి పీఠం నిర్వాహకులు తల్లాప్రగడ రామకృష్ణ శాస్త్రితో భూమి పూజ నిర్వహించారు. కర్రి సీతారామయ్య ఆలయం నిమిత్తం రూ. 5,55,555 విరాళం ప్రకటించారు. అంతేగాక సమీపంలో సమావేశపు మందిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రామకృష్ణ శాస్త్రి రామతత్వ ప్రవచనం వినిపించారు.